ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 08.05.2025 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో నెలకొన్న పరిణామాల దృష్ట్యా జాతీయ భద్రతకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులతో సమీక్షించారు.

2. ఆపరేషన్ సిందూర్ కు అన్ని రాజకీయ పక్షాలు సంపూర్ణ మద్దతు తెలియజేశాయి.

3. హైదరాబాద్ లో హైడ్రా తొలి పోలీస్ స్టేషన్ ను , హైడ్రా వెబ్ సైట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

4. ములుగు జిల్లా, వాజేడు మండలంలో ఈరోజు జరిగిన మందుపాతర పేలుడు, ఎదురుకాల్పుల్లో ముగ్గురు పోలీసులు, 8 మంది మావోయిస్టులు మరణించారు.

5. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**PM - HIGH LEVELMEETING**

దేశంలో నెలకొన్న పరిణామాల దృష్ట్యా, జాతీయ భద్రతకు సంబంధించి సన్నద్ధత, మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని సమీక్షించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వివిధ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. మంత్రులు, వ్యవస్థల మధ్య సమన్వయం ఎంతో అవసరమని ప్రధాని స్పష్టం చేశారు. మంత్రిత్వ శాఖలు పరస్పర సహకారంతో సాగాలనిసూచించారు. ఆయా మంత్రిత్వశాఖల కార్యదర్శులు

తమ పరిధిలో  పరిస్థితులను సమగ్రం  గా సమీక్షించుకోవాలని ఆదేశించారు. దేశం సునిశిత సమస్యను  ఎదుర్కొంటున్న సమయంలో నిరంతరం అప్రమత్తతో   ,  స్పష్టమైన సమాచారం , పరస్పర సంప్రదింపులద్వారా ముందుకు సాగాలని సూచించారు. జాతీయ భద్రత , కార్యాచరణ సంసిద్ధత, పౌరుల భద్రతకు ప్రభుత్వం నిబద్ధతతో ఉందని  ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

**NSD**

**VIKRAM MISRI:**

గత నెల 22వ తేదిన జరిగిన  పహల్గాంలో ఉగ్రదాడికి భారత్ సక్రమంగానే ప్రతి స్పందించిదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ       అన్నారు. కొద్ది సేపటి క్రితం న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మిస్రీ... పాకిస్తాన్ చర్యకు భారత్ చేపట్టినది ప్రతి చర్యే తప్ప కవ్వింపు కాదని అన్నారు. భారత్ చేసిన దాడిలో పాకిస్తాన్ లోని ఉగ్రవాద మౌలిక సదుపాయ వ్యవస్థ మాత్రమే దెబ్బతింది తప్ప, పౌరులకు ఎలాంటి హాని జరగలేదని అన్నారు. పాకిస్తాన్ దశాబ్దాల తరబడి భారత్ సరిహద్దులో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని అన్నారు.

NSD

**అఖిల పక్ష సమావేశం**

ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ బలగాలు ఉగ్రవాదంపై ప్రతీకార చర్యకు దిగడాన్ని అఖిల పక్ష నేతలు కొనియాడారు. ప్రభుత్వ చర్య పట్ల సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పార్లమెంట్ లో రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ రోజు జరిగిన సమావేశంలో డజనుకు పైగా పార్టీలు పాల్గొన్నాయి. పాకిస్తాన్ లో , పాక్ ఆక్రమిత జమ్ము కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై జరిపిన దాడి గురించి రక్షణ మంత్రి ఆయా పార్టీల నేతలకు వివరించారు. సమావేశానంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిర          ణ్ రిజీజు విలేకరులతో మాట్లాడుతూ,  ఈ సమావేశం నిర్మాణాత్మకంగా సాగిందని  , దేశం ఎదుర్కొంటున్న సవాళ్లపై నాయకులంతా బాధ్యతతో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారని చెప్పారు. ఇలాంటి క్లిష్ట

సమయంలో రాజకీయాలకు తావులేదన్నట్లుగా ప్రభుత్వ చర్యకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని రిజుజు  చెప్పారు.

**ఎస్ఎస్ డీ.**

## RAJNATH - SINDOOR

ఆపరేషన్ సిందూర్ కింద 9 ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమయ్యాయని,. పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు హతమయ్యారని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. ఈరోజు న్యూఢిల్లీలో నేషనల్ క్వాలిటీ కాన్ క్లేవ్ లో మాట్లాడుతూ మంత్రి... సాయుధ దళాల చర్య, ధైర్య సాహసాలకు అభినందనలు తెలిపారు. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలను సాయుధ దళాలు ధ్వంసం చేసిన విధానం దేశానికే గర్వకారణమని అన్నారు.

**సౌండ్ బైట్ ... రాజ్ నాథ్ సింగ్**

**NSD**

**BJP-అక్రమ వలసలు:**

రాష్ట్రంలో అక్రమ వలసదారులు ఎంతమంది ఉన్నారో స్పష్టమైన నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని BJP డిమాండ్ చేసింది. BJP రాష్ట్ర అధికార ప్రతినిధి , మీడియా ఇంచార్జ్ NV సుభాష్ హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ , దేశంలో గత UPA ప్రభుత్వం అక్రమ చొరబాటుదారుల విషయంలో కనికరంతో , దయ చూపిందనీ, ఉగ్రవాద దాడుల ద్వారా మూల్యం చెల్లించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్ సచివాలయంల నుంచి నెక్లెస్‌రోడ్ వరకు కాంగ్రెస్ పార్టీ ర్యాలీ తలపెట్టటాన్ని ప్రస్తావిస్తూ, ఉగ్రవాద చర్యలకు సహకరిస్తున్న లోకల్ స్లీపర్ సెల్స్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. కేంద్ర హోంశాఖ మార్గదర్శకాల మేరకు వీసా గడువు ముగిసిన వారిని దేశం నుంచి పంపించాలని ఆయన డిమాండు చేశారు.

**---MSL**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సౌండ్ బైట్:**

రైతులు మునగ సాగుపై ప్రత్యేక దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. రాష్ట్రంలో కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా 500 ఎకరాల్లో ఈ పంట సాగవుతోందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాలకు మునగ ఎగుమతి చేసే స్థాయికి రైతులు చేరుకోవాలని ఆకాంక్షించారు. దీనిపై కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకాశవాణితో మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ ... భద్రాద్రి కలెక్టర్**

PTC- B.KGM

**ఎస్ కౌంటర్**

ములుగు జిల్లా వాజేడు మండలంలో ఈరోజు మందుపాతర పేలుడు , ఎదురుకాల్పుల సంఘటనల్లో ముగ్గురు పోలీసులు, 8 మంది మావోయిస్టులు మరణించారు. ఆపరేషన్ కగార్ లో భాగంగా మావోయిస్టుల ఏరివేతకు భద్రతా బలగాలు గాలింపు చేపట్టిన క్రమంలో , మావోయిస్టులు మందుపాతర పేల్చి , కాల్పులు జరపడంతో ముగ్గురు పోలీసులు మృతిచెందారు. అనంతరం జరిగిన ఎదురు కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు చనిపోయారు. వారిలో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న , స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు బండి ప్రకాష్ ఉన్నారు. మరో అరుగురి వివరాలు అధికారికంగా తెలియవలసి ఉంది. ఈ సంఘటలపై మా ములుగు ప్రతినిధి మాట్లాడుతూ........

**బైట్ ... ములుగు ప్రతినిధి**

ఈ రెండు సంఘటనలతో  తెలంగాణ సరిహద్దులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

పీటీసీ, ములుగు

**WEATHER:**

రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాగల 24 గంటల్లో  కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రీ కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రీ భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజీగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ ఈ జిల్లాలకు యెల్లో అలర్ట్ ప్రకటించింది. వచ్చే 48 గంటల్లో రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పాటు తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా ఆ శాఖ పేర్కొంది.

PN

**ఐపీఎల్**

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా హిమాచల్ ప్రదేశ్ ధర్మశాలలో ఈ రాత్రి ఏడున్నర గంటలకు జరిగే మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడతాయి. గత రాత్రి కోల్ కోతాలో జరిగిన మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు,కోల్ కత్తా నైట్ రైజర్స్ ను 2 వికెట్ల తేడాతో ఓడించింది.

ఎన్ఎస్ డీ

**HYDRAA-CM:**

హైదరాబాద్ లో హైడ్రా ( HYDRA) తొలి పోలీస్ స్టేషన్ ను , హైడ్రా వెబ్ సైట్ ను  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిసేపటి క్రితం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెండా ఊపి 122 హైడ్రా వాహనాలను ప్రారంభించారు. ఇందులో 21-  DRF  ట్రక్కులు,  55- స్కార్పియోలు  ,  04-

ఇన్నోవా క్రిస్టా, 05- మినీ బస్సులు, 37- ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. హైడ్రా వెబ్ సైట్ ను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి... మానవ తప్పిదాల వల్లే నగరాలు జలవనరుల కొరతను ఎదుర్కొంటున్నాయని , నివాస యోగ్యం కాని విధంగా మారుతున్నా యని అన్నారు.

**–MSL**

**ఇందిరమ్మ ఇళ్లు**

రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని , ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిలో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకున్నామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.నల్లగొండ జిల్లా నకిరేకల్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని స్థానిక శాసన సభ్యుడు వేముల వీరేశంతో కలిసి మంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలో పేదల సొంతింటి కలనీ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు.

**పీటీసీ, నల్లగొండ**

**ధాన్యం సేకరణ**

జనగామ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం సంబంధిత రైతుల ఖాతా వివరాలను వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని , ప్రస్తుత వాతావరణ పరిస్థితి దృష్ట్యా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జనగామ మండలం పెద్దపహాడ్ , గోపరాజుపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఈరోజు ఆకస్మికంగా సందర్శించారు.

పిటిసి, జనగామ

**కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పనులను నాణ్యతతో , నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. తమ కార్యాలయం వెనుక భాగంలో అయిదు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న భవనం పనులను కలెక్టర్ ఈరోజు పరిశీలించారు.

**పీటీసీ...కామారెడ్డి**

**రాజన్న సిరిసిల్ల టిజి పాలిసెట్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 13న జరిగే టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఏర్పాటు పూర్తైనట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చెప్పారు. జిల్లాలో ఏడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 2 వేల 136 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకావలసి ఉందని ఆయన చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని చెప్పారు. ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు ఈ పరీక్ష జరుగుతుంది.

పిటిసి, సిరిసిల్ల

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రాత్రి 8 గంటల కు ప్రసారమయ్యే జాతీయ వార్తలు వినవచ్చు.